
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com మంగళవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.7, కనిష్ఠం 12.6





ఏసీబీకి పట్టుబడ్డ కిరణ్‌కుమార్

నగరంలో ఏసీబీ సోదాలు

- హైదరాబాద్‌లో ఏసీబీకి పట్టుబడ్డ జిల్లావాసి

నిజామాబాద్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాకు చెందిన సర్వేయర్ కిరణ్‌కుమార్ సికింద్రాబాద్ డివిజనల్ లెవల్ కార్యాలయంలో పనిచేస్తూ ఏసీబీకి పట్టుబడడంతో మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆస్తి రీ సర్వే విషయంలో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సదరు ఆస్తిదారుడి నుంచి 3 లక్షల లంచం డిమాండ్ చేసి మొదటి విడతలో లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ కిరణ్‌కుమార్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ నేపథ్యంలో ఆయన స్వస్థలం నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్‌లో గల నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. కిరణ్‌కుమార్ గతంలో నిజామాబాద్ ఏడీ కార్యాలయంలో, మాక్లూర్, ఆర్మూర్ మండలాల్లో సర్వేయర్‌గా పనిచేశాడు. ఆరేళ్ల క్రితం బదిలీపై హైదరాబాద్ వెళ్లాడు. ఇక్కడ పనిచేసిన సమయంలో కిరణ్‌కుమార్ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై ఏసీబీ అధికారులు కలెక్టరేట్‌కు వెళ్లి వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది.

కూరగాయాలు

- మార్కెట్‌లో పెరిగిన ధరలు
- జిల్లాలో తగ్గిన సాగు
- మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టం

6

ఎట్టకేలకు స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో ఆశావహులు పోటీకి సై అంటున్నారు. గతంలోనే నోటిఫికేషన్‌ను విడుదల చేసిన ఎన్నికల సంఘం హైకోర్టు ఆదేశాలతో అర్ధాంతరంగా రద్దు చేసింది. దీంతో స్థానిక ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నెల 24న హైకోర్టులో విచారణ ఉండగా, మార్చి 31లోగా పంచాయతీ ఎన్నికలు పూర్తిచేస్తేనే గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశాలు ఉండడంతో ఆ లోగా ఎన్నికలు పూర్తిచేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు ఇవ్వడం కుదరని పక్షంలో పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్‌లు ఇచ్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పల్లెల్లో మళ్లీ 'స్థానిక' సందడి మొదలైంది.



స్థానిక పోరుకు సై

జిల్లాలో 545 గ్రామ పంచాయతీలు

ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- డిసెంబరు 2వ వారంలో పంచాయతీ ఎన్నికలు
- ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు
- క్యాబినెట్ నిర్ణయంతో మళ్లీ గ్రామాల్లో 'స్థానిక' సందడి
- ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికారులు

నిజామాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక ఎన్నికలపై మళ్లీ ఆశలు చిగురిస్తు న్నాయి. గత అక్టోబరు నెలలోనే స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదలకాగా ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో విచారణ జరగగా కోర్టు 42శాతం రిజర్వేషన్‌లను కొట్టివేస్తూ స్థానిక ఎన్నికలపె స్టే విధించింది. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్‌లపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసినప్పటికీ హైకోర్టులోనే తేల్చుకోవాలని చెప్పడం రిజర్వేషన్లు 50శాతం మించ కూడదని సుప్రిం కోర్టు ఆదేశాల నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై స్తబ్దత నెలకొంది. సోమవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. డిసెంబరులో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో జిల్లా యంత్రాంగం ఎన్నికలు నిర్వహించేం దుకు సన్నహాలు చేస్తోంది. గతంలో ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు ఇస్తూ జీవో విడుదల చేయగా ఆ ప్రకారం అధికారులు రిజర్వేషన్‌లు ప్రకటించారు. కానీ హైకోర్టు తీర్పు నేపథ్యంలో మళ్లీ రిజర్వేషన్లు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. డిసెంబరు 1 నుంచి 9వరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన వారోత్సవాలను నిర్వహించనున్నారు. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వ హించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేస్తోంది. మొదట సర్పంచ్, ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 24న హై కోర్టులో విచారణ ఉండగా, మార్చి 31లోగా పంచాయతీ ఎన్నికలు పూర్తిచే స్తేనే గ్రామ పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశాలు ఉండడంతో ఆలోగా ఎన్నికలు పూర్తిచేసేందుకు ప్రభుత్వం

మిగతా 8వ పేజీలో...

జిల్లాలో మొత్తం 545 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదటి విడతలో 281 సర్పంచ్, 2510 వార్డుమెంబర్‌లకు, 2వ విడతలో 264 సర్పంచ్, 2512 వార్డుమెంబర్‌లకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికలపై శిక్షణ ఇచ్చారు. డిసెంబరు 2వ వారంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు గతంలో మాదిరే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో 2విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

ఇప్పటికే పూర్తి కావాల్సిన ఎన్నికలు..

స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే విధించడంతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. జిల్లాలో 2 విడతల్లో మొదట జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అక్టోబరు 23న మొదటి విడత పోలింగ్, అక్టోబరు 27న రెండో విడత పోలింగ్, నవంబరు 11న ఫలితాలు విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అక్టోబరు 31, నవంబరు 4న గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించేందుకు మొదట షెడ్యూల్ విడుదల కాగా హైకోర్టు తీర్పుతో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ప్రభుత్వం సైతం బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల విషయంలో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లినా.. హైకోర్టులోనే తేల్చుకోవాలని చెప్పడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. ఇప్పటికే పూర్తి కావాల్సిన స్థానిక ఎన్నికలను డిసెంబరులో పూర్తిచేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

'పది' ఫలితాలలో మరింతగా మెరుగుపడాలి

- ప్రణాళికాబద్ధంగా విద్యార్థులకు బోధించాలి
- వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడి

సుభాష్‌నగర్, నవంబర్ 18,(ఆంధ్రజ్యోతి): పదో తరగతి వార్షిక ఫలితాలలో ఉత్తీర్ణత శాతం మరింతగా మెరుగుపడేలా అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో జిల్లా విద్యా శాఖ పనితీరుపై ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలతో కలెక్టర్ మంగళవారం సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఒక్కో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల వారీగా నిర్వహణ తీరు, ఆయా బడులలో నెలకొన్న స్థితిగతులు, కొనసాగుతున్న బోధన తీరు, అవసరమైన సదుపాయాల కల్పన తదితర అంశాల గురించి చర్చిస్తూ దిశానిర్దేశం చేశారు. ఎంఈవో, కాంప్లెక్స్ హెచ్‌ఎం, ఏఈలతో కూడిన కమిటీలు పాఠశాలను సందర్శించి, సమగ్ర వివరాలతో రూపొందించిన నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ వీక్షిస్తూ, సమస్యల పరిష్కారం విషయమై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్

మిగతా 8వ పేజీలో... 8



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

రైతులను ఇబ్బందిపెడితే చర్యలు తప్పవు

- ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీలో కలెక్టర్

ధర్పల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తే నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. మండలంలోని దమ్మన్నపేట్‌లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ కేంద్రం ద్వారా మిల్లులకు ధాన్యం తరలింపు విషయంలో ఒకింత జాప్యం జరుగుతోందని కలెక్టర్ దృష్టికి రాగా వెంటనే స్పందించిన కలెక్టర్ దమ్మన్నపేట కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటివరకు రైతుల నుంచి

మిగతా 8వ పేజీలో... 8

సెలవుల్లో బల్దియా కమిషనర్

- అడిషనల్ కమిషనర్ రవీంద్రసాగర్‌కు బాధ్యతలు



రవీంద్రసాగర్

నిజామాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ రెండు వారాల పాటు సెలవుల్లో వెళ్లనున్నారు. వ్యక్తిగత అవసరాల కోసం సెలవు కోరుతూ కలెక్టర్ సి.వినయ్‌కృష్ణారెడ్డికి మంగళవారం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. బుధవారం నుంచి రెండు వారాలు కమిషనర్ దిలీప్‌కుమార్ సెలవుల్లో ఉండనున్నారు. ఆయన స్థానంలో మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రవీంద్రసాగర్‌కు ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు ఇవ్వనున్నట్లు తెలిసింది. రవీంద్రసాగర్ ప్రస్తుతం రెవెన్యూ విభాగం పనులు పర్యవేక్షిస్తున్నారు.

వైభవంగా మాస కల్యాణం

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాస మాస శివరాత్రిని పురస్కరించుకొని పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం వైభవంగా సాగింది. జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శివపార్వతుల కల్యాణాన్ని వేదమంత్రోచ్చరణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. నీలకంఠేశ్వర ఆలయం వేడుకలో శేఖర్ శర్మ వేదమంత్రాలు పఠించగా అర్చకులు మకరంద్ శాఖాయ్, నీలేష్‌లు కళ్యాణతంతును నిర్వహించారు. అదేవిధంగా శంభులింగేశ్వర ఆలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకల్లో పశుపతిశర్మ, ఉమామహేశ్వరశర్మ వేదమంత్రాలు పఠించగా అర్చకులు దేవశర్మ కళ్యాణ వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మధు, ఆలయ కార్యనిర్వాహణ అధికారి రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శంభులింగేశ్వర ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

కేటీఆర్‌కు ఘన స్వాగతం

6

- కమ్మర్‌పల్లి వద్ద బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు స్వాగతం పలికిన జిల్లా నేతలు
- కేటీఆర్‌కు ఆకుపచ్చ కండువాను కప్పిన ప్రశాంత్ రెడ్డి
- ఆదిలాబాద్‌లో పత్తి రైతులను కలవడానికి వెళ్తున్న కేటీఆర్



శిథిలావస్థలో ఎస్సారెస్పీ నిర్మాణ దృశ్యాలను ఉంచిన ప్రదర్శన శాల

విజ్ఞానం వినోదానికి.. విన్నపాలు

- ఎస్సారెస్పీ నిర్మాణానికి రెండు దశాబ్దాల కాలం
- మహా అద్భుత కట్టడ చరిత్ర నిర్మాణ దృశ్యాలు కనుమరుగు
- పశువుల కొట్టంగా మారిన ప్రదర్శన శాల

మెండోర, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఉత్తర తెలంగాణ జిల్లాలను సస్యశ్యామలం చేస్తూ ఆధునిక దేవాలయంగా పేరు గడించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 16 లక్షల ఎకరాల ఆయకట్టు రైతన్నలకు సిరుల పంటలను కురిపిస్తోంది. ఇంజనీర్ల మహాగొప్ప కట్టడంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నాలుగు ప్రధాన కాలువలు, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు సాగు నీరు అందిస్తోంది. 1963 సంవత్సరంలో మాజీ ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేశారు. 14.3కి.మీ ఉన్న ఆనకట్టు 42వరద గేట్లు, నాలుగు ప్రధాన కాలువలతోరెండు దశబ్దాల పాటు నిర్మాణ పనులు కొనసాగాయి. లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు, అదే విధంగా ప్రాజెక్టు నుంచి లిఫ్టుల ద్వారా అనేక పట్టణాలకు, గ్రామాల ప్రజలకు తాగునీరు అందిస్తోంది.

చరిత్ర నిర్మాణ దృశ్యాల కనుమరుగు..


శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఇంజనీర్ల బృందం, మేధస్సును ఉపయోగించి మహా నిర్మాణం చేపట్టారు. ప్రాజెక్టు నిర్మాణ దశలో జరిగిన సాంకేతిక పరిజ్ఞానం అంశాలను వివిధ రకాల ఉపయోగించిన ప్లాన్‌లను, నిర్మాణం జరుగుతున్నప్పుడు ఉపయోగించిన పరిజ్ఞానం వాటి దృశ్యాలను, బావితరాలకు ఉపయోగపడేలా చిత్రాలను (ఫొటో) తీశారు. ప్రాజెక్టు నుంచి మిగులు జలాలను దిగువకు వదిలేందుకు 42గేట్ల అమరిక, ప్రాజెక్టు దిగువన లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు చేపట్టిన కాలువల తవ్వకం, నిర్మాణం, హెడ్ రెగ్యులేటర్, నిర్మాణ పనులను అన్నింటిని ఆనాడే దృశ్యాలను తీసి ప్రదర్శన శాల (మోడల్ రూమ్) ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు సందర్శించడానికి వచ్చే పర్యాటకులకు, విద్యార్థులకు, రైతులకు, ఇంజనీర్లకు కంటికి వినోదం, విజ్ఞానం అందించేలా ప్రదర్శనశాలను అందుబాటులో ఉంచారు. ప్రదర్శన శాల దశబ్దకాలంగా పర్యాటకులకు ఆనందాన్ని పంచింది. కేవలం సిబ్బంది కొరతతో ప్రదర్శన శాల నిర్వహణ లేకపోవడం, నిర్మాణ దృశ్యాలను ఒక్కొక్కటిగా పాడై కృత్రిమంగా ఏర్పాటు చేసిన నమూనాలు శిథిలమై చిత్రాలు కనుమరుగై పోయాయి. ప్రస్తుతం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రదర్శనశాల జాడ లేకుండా పోయింది.

పశువుల కొట్టంగా ప్రదర్శన శాల..

ఆనాడే లక్షల రూపాయలను వెచ్చించి ప్రదర్శన శాల భవన నిర్మాణం ఏర్పాటు చేశారు. ప్రదర్శన శాల నిర్వహణ కోసం గైడ్, కేర్ టేకర్లను ప్రభుత్వం ఏర్పాటు చేయించింది. సంవత్సరాలు గడిచిన కొద్ది వారి ఉద్యోగరీత్య పదవి విరమణ పొందడంతో ప్రదర్శన శాఖ నిర్వహణ లేకుండా పోయింది. దీంతో ప్రదర్శన శాలలో ఉన్న నమూనా చిత్రాలన్నీ పాడై పోయాయి. విజ్ఞానాన్ని పంచే ప్రదర్శన శాల లేకపోవడంతో పర్యాటకులు నిరాశ చెందుతున్నారు. విజ్ఞాన విహార యాత్రలు వచ్చే పాఠశాల, కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులు మేదస్సు పంచే ప్రదర్శన శాల లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రదర్శనశాలకు మరమ్మతులు చేపట్టాలి..

: మచ్చర్ల రాజు, పర్యాటకుడు



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం జరిగిన నాటి ఫొటోలు ఉంటే ప్రాజెక్టు ఎలా నిర్మించారో చూసి సంతోష పడేవాళ్లం. కానీ ఈ రోజు అలాంటి ప్రదర్శన శాల శిథిలావస్థకు చేరుకుంది. మరమ్మతులు చేసి ఫొటోస్ ఏర్పాటు చేస్తే పర్యాటకులు వీక్షించి సంతోష పడుతారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి.

11 టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత



పీడీఎస్ బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సిరికొండ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రైస్‌మిల్లులో అక్రమంగా దిగుమతి చేస్తున్న ఉంచిన 11 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సిరికొండలో అధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ నుంచి పీడీఎస్ బియ్యాన్ని మండలంలోని కొండాపూర్ తరలిస్తున్నారనే పోలీసులకు సమాచారం అందడంతో సీఐ భిక్షపతి, ఎస్సై రామకృష్ణ తమ సిబ్బందితో కొండాపూర్‌లో కాపు కాశారు. మూడు వాహనాల్లో పీడీఎస్ బియ్యం బస్తాలను కొండాపూర్ గ్రామంలోని కవిత రైస్‌మిల్లులో దించుతుండగా పట్టుకున్నారు. పీడీఎస్ బియ్యమని స్పష్టం కావడంతో ఎస్సై రామకృష్ణ సివిల్ సప్లయీస్, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో డీటీ రవినాయక్ కొండాపూర్ వచ్చి పట్టుబడిన బియ్యం బస్తాలను, వాహనాలను సీజ్ చేసి, రైస్‌మిల్ యజమాని రవి గౌడ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రాణంపల్లి అభివృద్ధికి కృషి చేస్తా

- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

6

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ రహిత సమాజంలో భాగస్వాములు కావాలి
- బోధన్ ఏసీపీ శ్రీనివాస్



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

ఐక్యత, సమానత్వం కోసమే యూనిటీ మార్చ్

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): దేశంలో ఐక్యత, సమానత్వం కోసమే యూనిటీ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయనగుప్త అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని వర్ని చౌరస్తాలో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నుంచి పాత కలెక్టరేట్ వరకు నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణగుప్త జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ నిర్మాణం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని అన్నారు. పటేల్ స్వాతంత్ర్య పోరాటంలోనే కాదు భారత నిర్మాణంలోను గొప్ప పాత్ర పోషించాడని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 562 సంస్థానాలను ఒక్కతాటి పైకి తెచ్చి దేశాన్ని ఏకీకృతంగా నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, నెహ్రూ యువకేంద్రం అధికారి శైలిబెల్లాల్, డిప్యూటీ కమిషనర్ రవి బాబు, విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

క్రైం సమాచారం

బస్సును ఢీకొన్న ఆటో.. డ్రైవర్‌కు గాయాలు


ఇరుక్కున్న ఆటో డ్రైవర్

నవీపేట, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని యంచలో మంగళవారం బస్సును వెనుక నుంచి వచ్చిన ఆటో ఢీకొనడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ నుంచి భైంసాకు వెళ్తున్న ఆర్డీనరీ బస్సు యంచ బస్టాండ్ దాటిన తరువాత కొద్ది దూరంలో వెనుక నుంచి వాల్ పెయింట్ డబ్బాల లోడ్‌తో ఉన్న ట్రాలీ అదుపు తప్పి బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తన స్టీరింగ్ వద్దనే ఇరుక్కుపోయాడు. అదేసమయంలో బస్సు వెనుక వైపు అద్దాలు పగిలిపోగా ట్రాలీ ఆటోలో ఉన్న వాల్ పెయింట్ డబ్బాలు కింద పడటంతో చాలా భాగం పెయింట్ నేలపాలైంది. ఆటోలో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను జేసీబీ సహాయంతో బయటకు తీశారు. తీవ్రంగా గాయపడ్డ ఆటో డ్రైవర్‌ను 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై బస్సు డ్రైవర్ నవీపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బస్సులోని ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు వెల్లడించారు.

దాడి కేసులో యువకుడి రిమాండ్

నిజామాబాద్ రూరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో దాడులకు పాల్పడిన గౌతంనగర్‌కు చెందిన యువకుడిని రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈనెల 17న సాయంత్రం 6.40 గంటల సమయంలో నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ వద్ద గౌతంనగర్‌కు చెందిన గోవింద్ (28) బైక్‌పై వచ్చి సిగ్నల్ వద్ద ఆగివున్న కారును వెనుక నుంచి వచ్చి ఢీకొట్టాడు. మద్యంమత్తులో ఉన్న గోవింద్ కారులో ప్రయాణిస్తున్న నలుగురిని దుర్భాషలాడటమే కాకుండా వారిపై భౌతికదాడులకు పాల్పడి గాయపరిచాడు. దాంతో బాధితులు రూరల్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. సీఐ శ్రీనివాస్ కేసు నమోదుచేసి నిందితుడిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి నిందితుడికి 14రోజుల రిమాండ్ విధించారు.

ద్విచక్రవాహనం చోరీ

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని మనోరమ ఆసుపత్రి వద్ద ఉన్న యాక్టివా బైక్‌ను ట్రాలీ ఆటోలో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు తెలిపారు. హబీబ్‌నగర్‌కు చెందిన అమన్ మంగళవారం తన తండ్రిని ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లగా తన బైక్‌ను ఆసుపత్రి ఎదుట పార్క్ చేశాడు. బయటకి వచ్చి చూస్తే బండి లేకపోవడంతో ఆసుపత్రిలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి వాహనాన్ని ట్రాలీ ఆటోలో తీసుకెళ్లినట్లు కనిపించింది. వాహనాన్ని ఫైనాన్స్ ఏజెంట్లేనని తీసుకెళ్లారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదు రోజుల జైలు శిక్ష

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడిపిన నగరానికి చెందిన సంతోష్‌కు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 5రోజుల జైలు శిక్ష విధించినట్లు 1వ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. ఈ నెల 15న వాహనాలు తనిఖీ చేస్తుండగా సంతోష్ మద్యం తాగి వాహనం పట్టుబడ్డాడన్నారు. మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించి న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చగా జైలు శిక్ష విధించారన్నారని పేర్కొన్నారు.

మృతదేహానికి రీ పోస్టుమార్టం

రుద్రూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): భర్త మృతిపై అనుమానంతో మృతదేహాన్ని వెలికి తీయించిన సంఘటన రుద్రూర్‌లో చోటుచేసుకుంది. ఎస్సై సాయన్న కథనం ప్రకారం.. మండలంలోని ఆర్ఎస్సీ కాలనీకి చెందిన మేతరి సాయిలు(ట్రాక్టర్ డ్రైవర్) అనారోగ్యంతో బాధపడుతూ పది రోజుల కిందట మృతిచెందాడు. సాయిలు మొదటి భార్య శోభ మరణించగా, కోటగిరికి బొర్ర సాయవ్వతో రెండో వివాహమైంది. వీరికి ఓ కూతురు ఉంది. సాయిలు అనారోగ్యంతో మృతి చెందినా.. అంత్యక్రియలు చేసిన సమాచారం తనకు ఇవ్వలేదని భార్య సాయవ్వ ఆరోపించింది. తన భర్త మృతిపై గైని పెద్ద సాయిలు, గైని శివలీల, గైని పోచమ్మలపై అనుమానం ఉందని సాయవ్వ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భర్త మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ రీ పోస్టుమార్టం నిర్వహించాలని కోరింది. ఈ మేరకు కేసు నమోదుచేసి మంగళవారం సాయిలు మృతదేహాన్ని వెలికి తీశారు.

ఒకరి అదృశ్యం

బోధన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): సాలూర మండలం హున్సా గ్రామానికి చెందిన వడ్ల నరేందర్(45) ఐదేళ్ల కిందట అదృశ్యమయ్యాడని బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తెలిపారు. కుటుంబీకులు ఎంత వెతికినా జాడ కనిపించలేకపోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు.

రెండు వాహనాలపై కేసు

బోధన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మంజీరా సరిహద్దు ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా రెండు ఆటోలపై, రెండు టాటా ఏసీ ఆటో వాహనాలపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్‌రెడ్డి తెలిపారు.

కూరగాయాలు



కూరగాయల ధరలు మార్కెట్‌లో మంటపుట్టిస్తున్నాయి. సామన్యుడి వాటిని కొనడానికి అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. చేతిలో రూ.500 పట్టుకొని మార్కెట్‌కు వెళ్తే.. మునుపటిలా వారానికి సరిపడా కొనుక్కొచ్చే పరిస్థితి లేదు. కార్తీక మాసం, అయ్యప్ప దీక్షలు, వివాహాది శుభకార్యాలు ఉండటంతో కూరగాయాల వినియోగం విపరీతంగా పెరిగింది. పంటల సాగు తగ్గడం, మొంథా తుపాను ప్రభావంతో దిగుబడి పడిపోవడంతో ధరలు పెరిగాయి. - బోధన్

▸▸ మార్కెట్‌లో పెరిగిన ధరలు ▸▸ జిల్లాలో తగ్గిన సాగు ▸▸ మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టం

బోధన్ డివిజన్ పరిధిలోని హున్సా, మందర్న, ఖాజాపూర్, మినార్‌పల్లి, కొప్పర్గ, మహారాష్ట్రలోని బిలోలి, సగ్రోల్లి, ప్రాంతాలలో కూరగాయాలను సాగుచేస్తారు. మార్కెటింగ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రైతులు క్రమంగా సాగు తగ్గించారు. అక్కడక్కడా సాగు చేసిన పంటలు మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్నాయి. దీంతో కూరగాయల పెరిగిపోయాయి. దీనికి తోడు మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుంటుండటంతో వ్యాపారులు ఖర్చులను కలిపి వినియోగదారులపై వడ్డిస్తున్నారు. ధరలు రెట్టింపు కావడంతో ఓ వైపు వినియోగదారులు ఇబ్బందులు పడుతుంటే.. విక్రయించడానికి వెళ్తున్నా ఎవరూ కొనడానికి ముందుకు రావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు.

మహారాష్ట్ర నుంచి తెస్తున్నాం..

మొంథా తుపాన్ ప్రభావంతో కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. మహారాష్ట్రలోని బిలోలి, సగ్రోల్లి తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. వర్షాలు పడి పంటలు దెబ్బతినడంతో ధరలు పెరిగాయి. మరో పక్క రవాణా ఛార్జీలు అదనంగా పడటంతో కూరగా యల ధరలు భారీగా అయ్యాయి. **- ఎండీ జునేద్, వ్యాపారి**

ధరల పెంపుతో ఆర్థిక భారం



ఇటీవల కూరగాయాల ధరలు విపరీతంగా పెరిగాయి. వీటితో పేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోంది. మేము రోజూ 2-3 కిలోల కూరగాయాలను కొనుగోలు చేస్తాం. ఒకటి రెండు కూరగాయాలకు రెండు నుంచి మూడు వందలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది.
- నాగమణి, గృహిణి, బోధన్

కూరగాయల ధరల వివరాలు (రూ.ల్లో)

కూరగాయ	గతంలో	ప్రస్తుతం
టమాట	20	50
వంకాయ	40	80
బెండకాయ	40	80
కాకరకాయ	40	80
దోసకాయ	30	60
బీట్‌రూట్	40	80
క్యారెట్	60	100
క్యాబేజ్	30	60
చిక్కుడుకాయ	60	120
బీరకాయ	40	80
దొండకాయ	40	70
కొత్తిమీర	50	120
పుదీనా	50	120
పచ్చిమిర్చి	40	80


గోవా గవర్నర్‌ను సన్మానిస్తున్న కోటపాటి నరసింహనాయుడు

గోవా గవర్నర్‌ను కలిసిన కోటపాటి

ఆర్మూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన అశోక గజపతి రాజును మంగళవారం దక్షిణ భారత రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కోటపాటి నర్సింహనాయుడు మంగళవారం కలిసి సన్మానించారు. పనాజీలో గవర్నర్‌ను కలిశారు. విజయనగర సామ్రాజ్యంలో భాగమైన గోవాకు విజయనగర రాజు అశోక గజపతి రాజు గవర్నర్‌గా రావడం ఆనందదాయకమని కోటపాటి గుర్తుచేశారు. అనంతరం గవర్నర్ అశోక్ గజపతిరాజు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రైతు నాయకులు వెంకటేశ్వర్‌రావు, బాలకృష్ణ పాల్గొన్నారు.


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఎంపీడీవో శ్రీనివాస్

సాలూర, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా నాణ్యమైన భోజనాన్ని అందించాలని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. మంగళవారం మండలంలోని తగ్గెల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంపీడీవో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు భోజనం వడ్డించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. రికార్డులు, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. వంటశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ధన్‌రాజ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాణంపల్లి అభివృద్ధికి కృషి చేస్తా

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి


రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం

రుద్రూరు, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాణంపల్లి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పోచారం పేర్కొన్నారు. మండలంలోని రాణంపల్లిలో రూ.50 లక్షలతో మెటల్ రోడ్డు నిర్మాణానికి, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజుతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో 11 వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి, పంపిణీ చేశామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ హయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేకూరుస్తుందని వివరించారు. అదేవిధంగా మున్నూరు కాపు సంఘంలో వంట శాల లేదని కోరగా, వంటశాల నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాల గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట అరుణ్ కుమార్, ఉమ్మడి మండలాల ఏఎంసీ చైర్మన్ సురేష్ బాబా, తహసీల్దార్ తారాబాయి, మాజీ జడ్పీటీసీ గంగారాం, దిశా కమిటీ మెంబర్ నగేష్, నాయకులు రాము, సంగయ్య, పత్తి లక్ష్మణ్, బాలరాజు, రాములు, షేక్ ఖాదర్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లి వద్ద బీఆర్ఎస్ నేతలకు అభివాదం చేస్తున్న కేటీఆర్

కేటీఆర్‌కు ఘన స్వాగతం

కమ్మర్‌పల్లి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్‌లో పత్తి రైతులను కలవడానికి వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్)ను కమ్మర్‌పల్లి వద్ద బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి నియోజికవర్గ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చౌట్‌పల్లి చౌరస్తా వద్దకు చేరుకొని స్వాగతం పలికిన ప్రశాంత్‌రెడ్డి కేటీఆర్‌కు రైతు ఆకుపచ్చ కండువా కప్పారు. అనంతరం కేటీఆర్‌తో కలిసి ఆదిలాబాద్‌కు పయనమయ్యారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, నాయకులు బద్దం చిన్నారెడ్డి, సుధాకర్, గంగారెడ్డి, నరేందర్ కేకే, నరేందర్, రాజు, మురళి, మహేందర్, రఘు తదితరులు ఉన్నారు.

జిల్లాస్థాయి విజేతగా బాల్కొండ జట్టు


బాల్కొండ: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ముప్కాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్ -17 ఖోఖో పోటీల్లో బాల్కొండ కేజీబీవీ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రత్యేక అధికారిణి భవాని తెలిపారు. ప్రతిభ కనబర్చిన మైత్రి, శ్రీ వర్ష, నవశ్రీ, గంగోత్రిలను ఉమ్మడి జిల్లా ఖోఖో జటుట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన పీఈటీ రాధికను ఆమె అభినందించారు.

జోనల్‌స్థాయికి ఎంపిక..

భీమ్‌గల్: పట్టణంలో నిర్వహించిన బాలబాలిక ఖోఖో పోటీల్లో అండర్ 14, 17 విభాగంలో విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఫిజికల్ డైరెక్టర్ రమణ తెలిపారు. భీమ్‌గల్ అర్బన్ జోన్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కృషి స్కూల్ కరస్పాండెంట్ రవీందర్‌రెడ్డి, భీమ్‌గల్ అర్బన్ జోన్ ఇన్‌చార్జి సెక్రటరీ, సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు అభిషేక్ రాజాశేఖర్, లింగం, గంగాధర్, ప్రశాంత్, సునీల్, విశాల్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం కమ్మర్‌పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల అండర్ 17 జోనల్ స్థాయి విభాగంలో బాలబాలికల ఖోఖో జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేశారు. పీడీ వేముల నాగభూషణం, ఇన్‌చార్జ్ హెచ్ఎం రమాకుమారి పోటీలను ప్రారంభించారు.కార్యక్రమంలో పీఈటీలు శ్యామ్, నగేష్, మాధురి, లత, బాలు, ప్రీతి, లలిత, సంజీవ్ తదితరులున్నారు.


రథంపై ఉత్సవ మూర్తులు


హారతులతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

కనులపండువగా సప్తహారతి


పాల్గొన్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

పెర్కిట్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): నవనాథ సిద్దేశ్వర స్వామి దేవాలయం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం సప్తహారతి, గిరిప్రదక్షిణ కనులపండువగా కొనసాగింది. బహుళ మాస శివరాత్రి పురస్కరించుకొని సిద్దేశ్వర, సీతారామ లక్ష్మణ, అంజనేయ అయ్యప్ప ఉత్సవ విగ్రహాలను రథంపై ఊరేగిస్తూ సప్తహారతిని స్వామివారికి సమర్పించారు. వేడుకల్లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, మంగి రాములు మహరాజ్, నందీశ్వర మహరాజ్, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ సందర్శన


వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

పెర్కిట్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి నలంద పాఠశాల విద్యార్థులు వ్యవసాయ మార్కెట్ యార్డును మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అక్కడ జరిగే క్రయ విక్రయాలు, విధులపై మార్కెట్ కమిటీ సెక్రటరీ పరమేశ్వర్ రావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు మార్కెట్ కమిటీ ఉపయోగాలను వివరించారు. అనంతరం నలంద పాఠశాల ఉపాధ్యాయులు, సెక్రటరీ పరమేశ్వర్‌రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి సుమన్, సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు పవిత్ర, కవిత, శాలిని పాల్గొన్నారు.

నూర్పిడి కల్లాలకు భూమిపూజ

మోర్తాడ్ , నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రైతులు పంటలు ఆరబెట్టుకునేందుకు కల్లాల నిర్మాణానికి ఎంపీడీవో తిరుమల, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాములు మంగళవారం భూమిపూజ చేశారు. గ్రామానికి 12 కల్లాలు మంజూరయ్యాయని, ఒక్కో దానికి రూ.70వేలు కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు. రైతులు పండించిన పంటలు ఆరబెట్టుకునేందుకు, పంట నూర్పిడి చేసేందుకు అవసరం అవుతాయని ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో శ కుంతల, పంచాయతీకార్యదర్శి సైఫొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.


పంట నూర్పిడి కల్లాలకు భూమి పూజ చేస్తున్న ఎంపీడీవో తిరుమల

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన


ఆలయంలో పూజలు చేస్తున్న గౌడ కులస్థులు

జక్రాన్‌పల్లి , నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలిప్యాక్‌లో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలను గౌడ సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు లింబాద్రి గౌడ్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాజాగౌడ్, బోజగౌడ్, సుదర్శన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సురేష్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

ధర్మానిదే విజయం

కోటగిరి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ధర్మం వైపు నిలబడిన వారిని విజయం వరిస్తుందని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తోగుట పీఠాధిపతి మధుసూదనందస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శ్రీ సాయి అయ్యప్ప ఆలయ ప్రథమ వార్షికోత్సవాలు మంగళవారం నిర్వహించారు. అనంతరం ఆలయంలో 108 కళాశాలతో అభిషేకం, రుద్ర హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ విట్టల గుప్తా, నిశాంత్, అశ్విన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ప్రవచిస్తున్న మధుసూదనంద స్వామి


మైనంపల్లి హనుమంతరావుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న దృశ్యం

కుంభాభిషేకానికి ఆహ్వానం

నవీపేట,నవంబరు18(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఈనెల 29 నుంచి డిసెంబరు 1 వరకు నిర్వహించే మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. మంగళవారం మండలంలోని జన్నేపల్లి గెస్ట్‌హౌస్‌లో ఆలయ కమిటీ సభ్యులు మైనంపల్లి హనుమంతరావును ఆహ్వాన పత్రికను అందజేశారు. మూడు రోజుల పాటు ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కుటుంబ సమేతంగా హాజరుకావాలని కోరారు. స్వామివారి కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు.


బోధన్‌లో మాట్లాడుతున్న బోధన్ ఏసీపీ శ్రీనివాస్


జక్రాన్‌పల్లిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్సై


ప్రతిజ్ఞ చేయిస్తున్న రెంజల్ ఎస్సై చంద్రమోహన్

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మాదకద్రవ్యాల రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ పోలీసులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని వివిధ మండలాల్లో మంగళవారం ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు అలవాటు చేసుకోవద్దని, మత్తుకు బానిస కావద్దన్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వ సంకల్పంతో ప్రతి ఒక్కరు భాగస్వాములం కావాలని ప్రతిజ్ఞ నిర్వహించారు. వ్యసనాలకు అలవాటు జీవితం నాశనం అవుతుందన్నారు. **- నెట్‌వర్క్**


ఆర్మూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు, పాల్గొన్న మునిసిపల్ అధికారులు


సాలూర విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ విజయ్‌బాబు


నగదు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆర్థిక సహాయం అందజేత


ఏర్గట్ల, 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన లక్ష్మీ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా.. మంగళవారం కాంగ్రెస్ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ బాధిత కుటుంబానికి రూ.5 వేలు పంపించారు. కాంగ్రెస్ నాయకులు మృతురాలి కుటుంబానికి ఇంటికివెళ్లి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, జీవన్, మునిమానిక్యం తదితరులున్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భీమ్‌గల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ మునిసిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మునిసిపల్ కార్మికులు ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్నారని కానీ ప్రభుత్వం వీరికి కనీస సౌకర్యాలు కల్పించలేకపోతుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఏటా కార్మికులకు నిత్యవసర వస్తువులు, పనిముట్లు అందజేసి 3నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలను నిర్వహించి తగిన వైద్యం అందించాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరిచాలని డిసెంబరు 5 నుంచి 9 వరకు మెదక్‌లో రాష్ట్ర మహాసభలు చేపట్టామన్నారు. సమావేశంలో నాయకులు పోషన్న, గంగంగవ్వ, బాలవ్వరాజన్న, తదితరులున్నారు.


మాట్లాడుతున్న తెలంగాణ మునిసిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమేష్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

నాగిరెడ్డిపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషిచేస్తున్నానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని తాండూర్‌లో 60 కల్యాణలక్ష్మి, 3 షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, కొత్త రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకుంటుందని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 4 వేల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్టు తెలిపారు. తాండూర్‌లో అతిపురాతన త్రిలింగేశ్వర ఆలయ అభివృద్ధి కోసం రూ.75 లక్షలతో ప్రతిపాదనలు పంపించామన్నారు. అనంతరం త్రిలింగేశ్వర ఆలయంలో పవిత్ర కార్తీకమాసం సందర్భంగా ఆలయ నిర్వాహకులు మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి, నాగిరెడ్డిపేట తహసీల్దార్, శ్రీనివాస్ రావు, ఎంపీడీవో లలిత కుమారి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, తాండూర్ సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, కిష్టయ్య, ఇమామ్, శ్రీరామ్ గౌడ్, సురేందర్ గౌడ్, లక్ష్మణ్ ఠాగూర్, షాహిద్, మురళి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి వాటర్ ప్యూరిఫయర్ అందజేత



ఆలయానికి వాటర్ ప్యూరిఫయర్ అందజేస్తున్న దృశ్యం

బాన్సువాడటౌన్ , నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అయ్యప్ప ఆలయానికి మండలకేంద్రానికి చెందిన అన్నం హరీశ్ మంగళవారం వాటర్ ప్యూరిఫయర్‌ను అందజేశారు. వ్యవస్థాపక గురుస్వామి శంకర్, ఆలయ కమిటీ అధ్యక్షుడు అర్షపల్లి సాయిరెడ్డిలకు అందజేశాడు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సాయిరెడ్డి మాట్లాడుతూ.. దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించడం ఆనందంగా ఉందని, అయ్యప్ప కరుణాకటాక్షాలు ఎల్లవేళలా దాతలపై ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు పాండురంగశర్మ, అన్నం ముత్తయ్య, సవిత, ర్యాల విఠల్‌రెడ్డి, నక్క లక్ష్మణ్, సిద్ధి మహేశ్, మధు, అరుణ్, రాజు, నర్సన్నచారి, తదితరులు ఉన్నారు.

బీర్కూర్‌లో ఉచిత వైద్యశిబిరం



బీర్కూర్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

బీర్కూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని లయన్స్ భవనంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో వైద్యులు కంటి పరీక్షలతో పాటు షుగర్ పరీక్షలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు సతీష్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రమేష్, జోన్ చైర్మన్ సంతోష్, లయన్స్ కిషోర్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం సభ్యులు

నసురుల్లాబాద్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, షీ టీం మహిళలకు, విద్యార్థినులకు తోడుగా ఉంటుందని షీటీం సభ్యులు అన్నారు. మంగళవారం మండలంలోని నెమలి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు షీటీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం సభ్యుడు అనిల్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణ కోసం షీటీం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు ప్రియాంక, ఎస్బీ కానిస్టేబుల్ గంగారాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో సమస్యలు పరిష్కరించండి



వినతిపత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం

మద్నూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేనూర్ మోడల్ పాఠశాలను జుక్కల్ ఎమ్మెల్యే మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ షెడ్డు లేక ఆరుబయట కట్టెల పొయ్యిపై వంట చేస్తున్నారని, ఆట స్థలం లేదని సిబ్బంది తెలిపారు. అదేవిధంగా మోడల్ పాఠశాలకు సరిపోయే గదులు లేవని, హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు గదులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి ప్రిన్సిపాల్ నర్సాగౌడ్ తీసుకెళ్లారు. పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు మద్నూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పరమేష్ పటేల్, మాజీ సర్పంచులు విట్టల్ గురూజీ, హనుమంత్ రావ్ దేశాయ్, నాయకులు సబ్ డే చందు, పాఠశాల సిబ్బంది మారుతి, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తెచ్చి చూడు.. ఇల్లు కట్టి చూడు



బీర్కూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇళ్లు లేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందజేస్తున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ట్రాక్టర్ యజమానులు సిండికేట్‌గా ఏర్పడి ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను భారీగా పెంచడంతో లబ్ధిదారులు బెంబేలెత్తుతున్నారు.

మరోవైపు ఇసుక కొరత...

అసలే ఇసుక కొరత వేధిస్తుండగా ఈ చార్జీలు మరింత భారాన్ని మోపుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా మంజీరా నదిలో వరద నీరు భారీగా వచ్చి చేరింది. నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తడంతో మంజీరాలో వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. దీంతో ఇసుక కొరత తీవ్రంగా ఏర్పడింది.

చార్జీల భారం తగ్గాలంటే..

ఇసుక తరలింపునకు ట్రాన్స్‌పోర్ట్ చార్జీల ధరలు తగ్గాలంటే అధికారులు మండలంలో మరో రెండు మూడు గ్రామాల్లో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇస్తే మంచిదని ఇందిరమ్మ లబ్ధిదారులు పేర్కొంటున్నారు. అలా చేస్తే ఇసుకకు డిమాండ్ తగ్గి ధరలు తగ్గుతాయని పలువురు చెబుతున్నారు.

తవ్వకాలకు అనుమతులు

వర్షాలు తగ్గుముఖం పట్టడం తో మంజీరా నదిలో నీటి ప్రవాహం తగ్గింది. మండలంలో బరంగ్ ఏడ్గి, బీర్కూర్, కిస్టాపూర్, చించోలి, దామరంచ గ్రామాలలో ఇసుక పాయింట్‌లు ఉన్నాయి. అయితే ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికారులు బీర్కూర్ మండలం చించోల్లి గ్రామ సమీపంలోని మంజీరా నదిలో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇచ్చారు. ఇసుక కొరత తీవ్రంగా ఉండటంతో ఇసుకకు భారీగా డిమాండ్ ఏర్పడింది. మండలంలో 5 చోట్ల ఇసుక తవ్వకాల పాయింట్‌లు ఉండగా అధికారులు ఒకే గ్రామంలో చించొల్లిలో ఇసుక తవ్వకా లకు అనుమతులు ఇచ్చారు. దీంతో ఇసుక కోసం లబ్ధిదారుల నుంచి భారీగా డిమాండ్ ఏర్పడింది. ఇసుక డిమాండ్‌ను ఆసరగా చేసుకుని ట్రాక్టర్ యజమానులు ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను భారీగా పెంచేశారు.

ఎమ్మెల్యే ఆదేశాలు సైతం..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఏ గ్రామానికి ఎంత మేర ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు వసూలు చేయాలనే విషయమై ట్రాక్టర్ యజమానులతో ఇదివరకే ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చర్చించారు. లబ్ధిదారుల నుంచి తక్కువ మొత్తంలో చార్జీలు వసూలు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆ ఆదేశాలను లెక్కచేయకుండా ట్రాన్స్‌పోర్ట్ చార్జీలను భారీగా పెంచేశారు. గతంలో బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాలకు రూ.2 వేల నుంచి 2,500 వరకు వసూలు చేసేవారు. ప్రస్తుతం రూ.2,700 నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చార్జీలను పెంచినా అధికారులు పట్టించుకోవడం లేదు. మంజీరాలో మొరంతో దారులు వేయ డానికి రూ.4 లక్షలు ఖర్చయ్యిందని, అందుకే చార్జీలు పెంచామని ట్రాక్టర్ యజమానులు చెప్పడం గమనార్హం.

- ట్రాన్స్‌పోర్ట్ చార్జీల పేరిట ఇసుక ధర పెంపు
- ట్రాక్టర్ యజమానుల సిండికేట్
- లబ్ధిదారుల జేబుకు చిల్లు
- పట్టించుకోని అధికారులు

చార్జీలు వసూలు చేస్తే చర్యలు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నాం. ట్రాన్స్‌పోర్ట్ చార్జీల పేరిట ట్రాక్టర్ యజమానులు అధిక డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

- సాయిభుజంగరావు, తహసీల్దార్



సమావేశంలో మాట్లాడుతున్న సందీప్

తిమ్మాపూర్‌లో రుణమేళా

బీర్కూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో మంగళవారం నసురుల్లాబాద్ మండలకేంద్రంలోని డీసీసీబీ బ్యాంకు ఆధ్వర్యంలో రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నసురుల్లాబాద్ డీసీసీబీ బ్యాంకు మేనేజర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ.. నసురుల్లాబాద్ డీసీసీబీ బ్యాంకు పరిధిలోని రైతులకు కర్షకమిత్ర రుణాలు, గృహ రుణాలు, విద్యా రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల రైతులు తమ బ్యాంకు అధికారులను సంప్రదించి రుణాలు పొందాలని ఆయన కోరారు. అదే విధంగా డిజిటల్ లావాదేవీలు, లాకర్ సదుపాయాలు, డిపాజిట్‌లపై అధిక వడ్డీలు అందిస్తున్నామని తెలిపారు. బంగారు ఆభరణాలపై కూడా రుణాలు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. కార్యక్రమంలో మైలారం విండో అధ్యక్షుడు హన్మంత్ రావు, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ భూమేష్, సీఈఓ నరేందర్, డైరెక్టర్లు రవి, సంగ్యా నాయక్, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభను పెంపొందించుకోవాలి

పెద్ద కొడప్‌గల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు టెక్నాలజీ ద్వారా ప్రతిభను పెంపొందించుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రూ.54 లక్షల నిధులతో నిర్మించిన అదనపు తరగతుల గదులు, సైన్స్‌ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని సన్మార్గంలో పయనించేలా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి చిన్నారుల భవితకు బంగారు బాటలు వేస్తుందని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో విద్యావ్యవస్థను మెరుగు పర్చాలని, ప్రతి పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయ సిబ్బంది తరగతి గదులు, ల్యాబ్‌లు ఇతర మౌలిక అంశాల కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాల వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ నిరాదరణకు గురై వెనుకబాటు తనానికి గురైందని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో అభినవ్ చందర్, ఎంఈవో ప్రవీణ్ కుమార్, ప్రదానోపాధ్యాయురాలు కమల, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు నాగిరెడ్డి, చిప్ప మోహన్, మల్లప్ప పటేల్, శ్యామప్ప, హైమద్, అనంత్‌రావ్ దేశాయ్, సంజీవ్, బస్వరాజ్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.



తరగతి గదిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు

ఇళ్ల నిర్మాణపనులు వేగవంతం చేయాలి

నసురుల్లాబాద్, పెద్దకొడప్‌గల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండల వ్యాప్తంగా నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నిర్మాణాలు పూర్తిచేసిన వారికి విడతల వారీగా బిల్లులు అందేలా చూడాలని అన్నారు. ఆయన వెంట ఎంపీవో సూర్యకాంత్, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, కారోబార్ రతన్, లబ్ధిదారులు, తదితరులు ఉన్నారు.

● పెద్దకొడప్‌గల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి కిషన్ పేర్కొన్నారు. మంగళవారం కాస్లాబాద్‌లో ఇళ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ మంజూరు పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో అభినవ్ చందర్, ఎంపీవో లక్ష్మీకాంత్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి శివాజీ, నాయకులు హైమద్, భూషప్ప తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

మహిళలకు పుస్తకాల పంపిణీ

మద్నూర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాయి. ఇందులో భాగంగా మంగళవారం మద్నూర్ ఐకేపీ కార్యాలయంలో నిరక్షరాస్యులైన మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ దుర్గా, సంగీత అక్షర వికాసం పుస్తకంలో ఉన్న విషయాలను వివరించారు. అక్షరాస్యత పైన గ్రామ సంఘంలో ఒక కమిటీ ఏర్పాటుచేసుకొని నిరంతరం పర్యవేక్షణ చేయాలని వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం జగదీష్ కుమార్, మండల సమైక్య అధ్యక్షురాలు రేణుక, సీసీలు అకౌంటెంట్లు ఆయా గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు వీవోఏలు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

జుక్కల్ మార్కెట్ బంద్

జుక్కల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల కేంద్రంలో రహదారి నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరుతూ మండల కేంద్ర ప్రజలు స్వచ్ఛందంగా వ్యాపార దుకాణాలను మూసి ఉంచి బంద్ పాటించారు. గ్రామ పెద్దలు జుక్కల్ మండల కేంద్రంలో తిరు గుతూ ప్రతి దుకాణం బందు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో రహ దారి అధ్వానంగా మారడంతో సదరు కాం ట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తూ కాలం వెలదీ స్తున్నారని అన్నారు. దీంతో రాకపోకలు నిర్వహించే ప్రజలకు ఇబ్బందిగా ఏర్పడిం ది. ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని వారన్నారు. జుక్కల్ మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా వారి వారి దుకాణాలు మూసి ఉంచి జుక్కల్ బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జుక్కల్ మండలకేంద్రంలో దుకాణాలను బంద్ చేయిస్తున్న ప్రజలు



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న దృశ్యం

బాధిత కుటుంబాలకు పరామర్శ

ముప్కాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపల్లి గ్రామంలో బాధిత కుటుంబాలను మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆరేపల్లి మురళి తల్లి ఇటీవల మరణించింది. గ్రామానికి చెందిన ఆరెపల్లి భోజన్న కాలేయ సంబంధిత ఆపరేషన్ అయింది. ఆరేపల్లి నర్సుబాయి క్యాన్సర్‌తో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ముప్కాల్ మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యపై విద్యార్థులకు అవగాహన

కోటగిరి, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల వసతులతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందుతుందని కోటగిరి జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రమోద్ పేర్కొన్నారు. కోటగిరి, పోతంగల్ మండలాల్లోని పలు జిల్లా పరిషత్ పాఠశాలల్లో మంగళవారం 9, 10వ తరగతి విద్యార్థులతో ఇంటర్ విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దత్తాత్రి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో మాట్లాడుతున్న అధ్యాపకులు ప్రమోద్

వైద్యుల సలహాతో మందులు వాడాలి

రెంజల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): వైద్యుల సలహా మేరకే యాంటీబయాటిక్ మందులను వాడాలని వైద్యాధికారి సాహిస్త ఫిర్దోస్ అన్నారు. మంగళవారం వరల్డ్ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా రెంజల్‌లో వైద్యసిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఈ ర్యాలీ సాగింది. వైద్యుల సూచనలు లేకుండా యాంటీబయాటిక్ మందులు వాడకూడదని, రోగులు తప్పనిసరిగా వైద్యులను సంప్రదించి వైద్యుల మందులు వాడాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రమోదిత, ఆరోగ్య విస్తీర్ణ అధికారి కరిపె రవీందర్, సూపర్‌వైజర్ మాలాన్‌బి, సిబ్బంది తదితరులు ఉన్నారు.



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

బోధన్‌లో పోలీసుల ఆపరేషన్ చబూత్ర

బోధన్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో పోలీసులు రాత్రి వేళల్లో ఆకతాయిల పనిపట్టేందుకు ఆపరేషన్ చబూత్ర పేరిట చర్యలు చేపడుతున్నారు. సోమవారం రాత్రి పట్టణ సీఐ వెంకట నారాయణ పోలీసులతో కలిసి రాకాసిపేట్, గోశాల ప్రాంతాలలో ఆపరేషన్ చబుత్ర నిర్వహించారు. రాత్రిపూట తిరుగుతున్న 42 మంది యువకులను పట్టుకున్నారు. మంగళవారం ఉదయం వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. 13 వాహనాల పత్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. రాత్రి వేళల్లో పనిలేకున్నా రోడ్లమీద తిరగవద్దన్నారు. అతివేగం, అధిక శబ్దాలతో వాహనాలను డ్రైవింగ్ చేయవద్దని పేర్కొన్నారు. మొదటి సారి పట్టుబడినందున వదిలివేస్తున్నామని, మరోసారి ఇలానే జరిగితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. యువత చెడుమార్గంలో వెళ్లకుండా తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలలి అన్నారు. పట్టణ ఎస్ఐలు భాస్కర్ చారి, చిరంజీవి, హబీబ్ ఖాన్‌లతో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

తెలంగాణ జాగృతి అడహక్ కమిటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్

నవీపేట, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ జాగృతి తన సత్తాను చాటుతుందని జాగృతి బోధన్ నియోజకవర్గం అడహక్ కమిటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే మూడు, నాలుగు మాసాల్లో జాగృతిలో భారీగా చేరికలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల సిద్దిపేటకు చెందిన కొందరు బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు ఇటీవల పలువురు అనర్హులకు సైతం రేషన్ కార్డులు ఇప్పించారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ సభ్యుడు రాఘవేంద్ర యాదవ్, అధికార ప్రతినిధి శేఖర్‌రాజు, రాజేశ్వర్, పితాంబర్, కృష్ణమోహన్‌రావు, శ్రీనివాస్, గంగాధర్, శ్యామ్, ఉన్నారు.



నవీపేటలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి అడహక్ కమిటీ సభ్యుడు ప్రవీణ్‌కుమార్

'స్థానిక' పోరుకు సై..

(5వ పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వపరంగా బీసీలకు 42శాతం రిజర్వేష న్‌లు ఇవ్వడం కుదరని పక్షంలో పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్‌లు ఇచ్చేందుకు క్యాబినెట్‌లో ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో పాత పద్ధతిలోనే గ్రామ పంచాయతీలకు మళ్లీ రిజర్వేషన్‌లు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానా లకు కూడా పాత పద్ధతిలోనే రిజర్వేషన్‌లు ప్రకటిం చనున్నారు. గత అక్టోబరు నెలలోనే స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదలకాగా హైకోర్టు తీర్పుతో వాయిదా పడ్డ ఎన్నికలకు మళ్లీ రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గ్రామాల్లో మళ్లీ రాజకీయ వాతావరణం మొదలైంది.

'పది' ఫలితాలలో మరింతగా మెరుగుపడాలి

(5వ పేజీ తరువాయి)

మాట్లాడుతూ, పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు నమోదు అయ్యేలా ప్రతి పాఠశాలలో ప్రణాళికాబద్ధంగా విద్యను బోధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. పాఠశాలలకు విద్యార్థిని, విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా పర్యవేక్షణ జరపాలని, ఒకవేళ ఎవరైనా గైరా జరు అయితే, అదే రోజు సాయంత్రం లోపు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి పిల్లలను రెగ్యులర్ గా బడికి పంపాల్సిందిగా కోరాలన్నారు. వయోజన విద్య విషయంలోనూ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, జిల్లాలో 59వేల మంది వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వీలుగా 5900 మంది విద్యా వలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. ఒక్కో వలంటీర్ 10 మందికి విద్యను నేర్పిస్తారని అన్నారు. పాఠశాలల్లో నిరుపయోగంగా ఉన్న స్క్రాప్‌ను నిబంధనలు పాటిస్తూ డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట ఫర్నిచర్ మరమ్మతులు చేయించాలని, ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుత్, నీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు. పెండింగ్లో ఉన్న సివిల్ వర్క్స్ ను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, ఇంటర్నెట్ సదుపాయం సమకూర్చుకోవాలని సూచించారు. తగిన పుస్తకాలతో లైబ్రరీ, రీడింగ్ కార్నర్‌లు ప్రతి బడిలో ఉండాలని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని, భోజన ఏజెన్సీల నిర్వాహకులకు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు జరిపించాలన్నారు. ప్రతి బడిలో కిచెన్ గార్డెన్ల నిర్వహణ సమర్థవంతంగా జరగాలని అన్నారు. ఆధార్ కార్డు లేని విద్యార్థులను గుర్తించి వారికి జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించి, ఆధార్ కార్డు కోసం దరఖాస్తు చేయించాలని, ప్రతి విద్యార్థికి సంబంధించిన అపార్ జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఈవో పి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు

(5వ పేజీ తరువాయి)

సేకరించిన ధాన్యం ఎంత, ఇంకా ఎంత ధాన్యం ససేకరించాల్సి ఉంది అని ఆరా తీశారు. ఇప్పటికే 13 లోడ్ల లారీల ధాన్యం పంపించామని, మరో ఐదు లారీల వరకు వడ్లు సిద్ధంగా ఉన్నాయని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమాచారం అందించినప్పటికీ రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు కోసం లారీలు పంపడం లేదని తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ ట్రాన్స్ పోర్ట్ కంట్రాక్టర్‌ను అప్పటికప్పుడు ఫోన్ ద్వారా సంప్రదించి లారీలు పంపకపోవడానికి గల కారణం ఏమిటని నిలదీశారు. తక్షణమే సరిపడా లారీలు కొనుగోలు కేంద్రానికి పంపాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ధాన్యం వెంటవెంటనే అన్ లోడింగ్ జరగాలని, ట్రక్ షీట్లు సకాలంలో తెప్పించుకుని వేగంగా ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. మరో వారం రోజుల పాటు కష్టపడితే ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా పూర్తవుతుందని, ఈ దిశగా అధికారులు, సిబ్బంది అందరూ చొరవ చూపాలని సూచించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ శాంత, అధికారులు ఉన్నారు.



కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో రాములునాయక్

సమస్యలపై దృష్టి పెట్టండి

▸ గ్రామ కార్యదర్శులకు ఎంపీడీవో ఆదేశాలు

మోపాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో రాములు నాయక్ గ్రామ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మోపాల్ మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రతిరోజు గ్రామ పంచాయతీకి వెళ్లాలని అన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు నర్సరీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. సమావేశంలో ఆయా గ్రామాలకు చెందిన కార్యదర్శులు పాల్గొన్నారు.

తప్పుడు పత్రాలు సృష్టించి మోసం

▸ నిందితులపై కేసు నమోదు

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): నగరంలోని 4వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోర్గాం(పి) గ్రామానికి చెందిన పూలల కనకయ్యకు ఒక ఎకరం వ్యవసాయ భూమి కొనిస్తామని చెప్పి నమ్మబలికి 46లక్షల 8వేల 200ల రూపాయలు తీసుకుని తప్పుడు పత్రాలు సృష్టించిన ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు 4వ టౌన్ ఎస్‌హెచ్‌వో సతీష్‌కుమార్ తెలిపారు. కనకయ్య ఫిర్యాదు మేరకు చిలుక సాయిలు, షేక్ షైమద్ నబిలను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడని ఇప్పటికే షైమద్ నబిపై గతంలో కామారెడ్డి, నిజామాబాద్‌లలో నకిలి పత్రాలు సృష్టించి మోసం చేసిన కేసులో జైలుకు వెళ్లి వచ్చాడని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

న్యాయవాదిపై దాడి.. ఇద్దరి అరెస్టు

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): న్యాయవాది కాశీపై హత్యాయత్నం చేసిన హర్షద్‌రావు, ముజాహిద్‌లను అరెస్టు చేసినట్లు 2వ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సయ్యద్ ముజాహిద్ తెలిపారు. గత కొంతకాలం క్రితం ఖిల్లా రోడ్డులో న్యాయవాది కాశీమ్‌పై అర్షద్‌ఖాన్, అతని కొడుకులు ముజాఫర్‌ఖాన్ దాడిచేశారు. వారిపై కేసు నమోదు చేయగా అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నారన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం అర్షద్‌ఖాన్, అతడి కుమారుడు ముజాహిద్‌ఖాన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. మరొకరు పరారిలో ఉన్నారని అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సిరికొండ,నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆర్‌బీఎస్‌కే(రాష్ట్రీయ బాల్ స్వస్థ్య) కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థులకు వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ అనిత తన బృంద సభ్యులతో కలిసి పాఠశాలలో 18 ఏళ్లలోపు బాలబాలికలకు కంటి, చెవి, దంతాల పరీక్షలతో పాటు హిమోగ్లోబిన్ స్థాయి పరిశీలన చేశారు. బరువు, ఎత్తు లాంటి కొలతలు నిర్వహించారు. విద్యార్థుల్లో పోషణ లోపాలను గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి పాల్గొన్నారు.



మార్కెట్ యార్డులో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి

పసుపు దొంగను పట్టించాం

▸ ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి

మోపాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): మార్కెట్ యార్డులో పసుపు దొంగతనానికి పాల్పడ్డ ఓ వ్యక్తిని పట్టుకొని అతడి నుంచి 2 బస్తాల పసుపును స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పచెప్పినట్లు ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి తెలిపారు. ఇటీవల మార్కెట్ యార్డులో పసుపు దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా సెక్యూరిటీ గార్డులతో ప్రత్యేక దృష్టి పెట్టించామన్నారు. మార్కెట్ యార్డులో ఉన్న కమీషన్ ఏజెంట్లు తమ షాపుల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు నైట్ వాచ్‌మెన్‌లను నియమించుకోవాలని కోరారు. తమ సెక్యూరిటీ సిబ్బంది కూడా గేట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు.

42 శాతం రిజర్వేషన్లకు ఉద్యమించాలి

▸ తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ



బీసీ సంఘం సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

నిజామాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కేంద్రంపై కుంటిసాకులు చెప్పడం మహామోసమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని ఓ హోటల్‌లో సమావేశం నిర్వహించగా.. తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ మాట్లాడారు. బీసీలకు స్థానిక, విద్య, ఉద్యోగ రంగాల్లో వారికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ములాఖత్ అయ్యాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బీసీ వ్యతిరేక విధానాలు అమలుచేస్తున్నారని మండిపడ్డారు. బీసీలను తక్కువగా అంచనా వేయవద్దని, బీసీలంతా ఐక్యంగా ఉద్యమాలకు సిదం కావాలని పిలుపునిచ్చారు. డిసెంబరు 9న హైదరాబాద్‌లో తిరుగుబాటు మహాసభ నిర్వహించనున్నామని, బీసీలు పెద్ద సంఖ్యలో హాజరై బీసీల సత్తా చాటాలన్నారు. సమావేశంలో నాయకులు కొండ వీటి శ్యామ్, నాగరాజు, అంబాదాస్, పృథ్వీరాజ్, గంగాధర్, అంజయ్య, మనోజ్ యాదవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

సుభాష్‌నగర్, నవంబరు 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు హన్మంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ రిజిస్ట్రేషన్ కోసం ఈనెల 29లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో క్లౌడ్ కంప్యూటింగ్, వెబ్ డెవలప్‌మెంట్, యాప్టిట్యూడ్ రిజనింగ్‌లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 6నెలల వాలిడిటీతో రూ.599 చెల్లించి శిక్షణ తీసుకోవచ్చన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5గంటలలోపు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.



ఫలితాలు వెల్లడిస్తున్న టీయూ అధికారులు

పీజీ ఫలితాల విడుదల

నిజామాబాద్ సిటీ, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఆగస్టు/సెప్టెంబరు నెలల్లో నిర్వహించిన ఎంఏ/ఎమ్మెస్సీ/ఎంకామ్ రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను మంగళవారం వెల్లడించారు. తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ సంపత్ కుమార్ ఫలితాలు విడుదల చేశారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి, ఫలితాలు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, డాక్టర్ సంపత్ పాల్గొన్నారు.

గర్భిణుల నమోదులో అలసత్వం వద్దు

డీఎంహెచ్‌వో రాజశ్రీ



పీసీలో సమీక్షిస్తున్న డీఎంహెచ్‌వో రాజశ్రీ

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): గర్భిణుల నమోదులో అలసత్వం వహించరాదని ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు నెలవారీ లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజశ్రీ ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని వైద్యశాఖ కార్యాలయంలో మంగళవారం జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై జిల్లా ఉప వైద్య అధికారులు, ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ప్రతి ఒక్కరు ఆబాస్ అటెండెన్స్ మొదలుపెట్టాలన్నారు. రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. గర్భిణుల వివరాల నమోదు పక్కాగా ఉండాలని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడే మహిళలను సమయానికి ఆరోగ్య మహిళ కేంద్రాలకు తరలించి, అవసరమైన ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని ఆదేశించారు. యాంటీ బయోటిక్స్ వాడకాన్ని తగ్గించేలా చూడాలన్నారు. క్షయ నియంత్రణకు అందరూ పాటుపడుతూ.. అనుమానిత వ్యాధిగ్రస్తులందరికీ తెమడ పరీక్షలు చేయాలన్నారు. జిల్లాలో మొబైల్ ఎక్స్‌రే మిషన్‌లు 2 ఉన్నాయని వాటిని ప్రణాళికాబద్ధంగా ఉపయోగించాలని, మారుమూల ప్రాంతాలకు తీసుకెళ్లి ఎక్స్‌రేలు తీయాలన్నారు. పీహెచ్‌సీ వైద్యులు, పర్యవేక్షణ అధికారులు రోజూ పర్యవేక్షిస్తూ వారి లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్వేత, డీఎంవో వెంకటేష్, డీఎస్‌వో డాక్టర్ నాగరాజు, సుప్రియ, నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఠాణాకుర్దులో నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో శ్రీనివాస్‌రావు

గ్రామాల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టండి

▸ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు

మోపాల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై గ్రామ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని డీపీవో శ్రీనివాస్‌రావు సూచించారు. మంగళవారం మండలంలోని ఠాణాకుర్దు, మోపాల్ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పనులు, గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. ఆయనవెంట ఎంపీడీవో కిరణ్‌కుమార్ తదితరులున్నారు.



ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డిని సన్మానిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్లు

ప్రణాళిక సంఘం అధ్యక్షుడితో భేటీ

సుభాష్‌నగర్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డిని ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కలిసి చిన్నారెడ్డిని ఘనంగా సన్మానించారు. ల్యాబ్ టెక్నీషియన్లకు పోస్టింగులకు నవంబర్ నెలలోనే పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ చేతుల మీదుగా ఆర్డర్ కాపీలు అందజేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ల్యాబ్ టెక్నీషియన్ అభ్యర్థులు పాల్గొన్నారు.

పొగ మంచుతో జాగ్రత్త

▸ హైబీమ్ లైట్లు వాడొద్దు.. లోబీమ్ వాటితోనే మేలు

▸ జిల్లా వాహనదారులకు సీపీ సాయిచైతన్య సూచనలు

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): చలికాలంలో పొగమంచు ఉంటున్నందున రహదారులపై వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం చలితీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షిత దూరం పాటించాలన్నారు. హైబీమ్ లైట్ వాడకం నిషేధించాలని పేర్కొన్నారు. లోబీమ్ లైట్ వాడకమే మేలని పేర్కొన్నారు. సడన్ బ్రేక్‌లు వేయకూడదని, అత్యవసర నిమిత్తం ఇండికేటర్‌లు వాడాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలన్నారు. రాత్రి, తెల్లవారుజామున పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రయాణాలు చేయకుండా ఉండడం ఉత్తమమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు.

కేంద్ర పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

▸ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త సూచించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం అర్బన్ నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పార్టీ బలపడేది కార్యకర్తల అంకిత భావం ద్వారానే అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేర వేయడంలో కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ కమిటీలను బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ అంతర్గత క్రమశిక్షణ, ఐక్యత, ప్రజల్లో విశ్వాసం పెంచడంలో అందరు కలిసి పనిచేయాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు, దేశ రక్షణ వంటి అంశాలు ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్‌కర్ లక్ష్మీనారా యణ, జ్యోతి, వీరేందర్, ఆనంద్‌రావు, కిషోర్, గడ్డం రాజు, భూపతి పాల్గొన్నారు.



సాంస్కృతిక నృత్యం చేస్తున్న విద్యార్థులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నుడా చైర్మన్ కేశ వేణు

ఇందూరు యువత సేవలు అభినందనీయం

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిరంతర నిర్విరామ నిస్వార్థ సేవలతో ఇందూరు యువత సమాజాన్ని జాగృతం చేస్తుందని, వారి సేవలు అభినందనీయం అని నుడా చైర్మన్ కేశవేణు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన 14వ వార్షికోత్సవాలకు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందూరు యువత మొట్టమొదట చిన్న కార్యక్రమాలతో ప్రారంభమైన సంస్థ అంచెలంచెలుగా తమ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును పొందిందన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు అనాథ శవాలకు దహన సంస్కారాలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిబాబు మాట్లాడుతూ.. తన శ్వాస ఉన్నంతవరకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని అన్నారు. కార్యక్రమంలో సుజన్, గంగారాం, సంజీవ్‌రావు, బాలకిషన్, సుజాత, గంగాధర్, జగన్మోహన్, దర్శనం రాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): సమాజాన్ని మాదక ద్రవ్య రహిత సమాజంగా మార్చడంలో ప్రతి వ్యక్తి పాత్ర ముఖ్యమైందని జీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జీజీ కళాశాలలో 3వ టౌన్ పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నివారణ కమిటీ సభ్యులు ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. క్రమశిక్షణ అలవాట్లను జీవనశైలిని చక్కగా ఏర్పర్చుకోవాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రంగరత్నం, కొఆర్డినేటర్ డాక్టర్ రాజేష్, మహేదాబేగం, పీఆర్‌వో, డాక్టర్ దండు స్వామి, రమేష్‌గౌడ్, షేక్ చాంద్, పూర్ణచందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు తీసుకోవాలి

సుభాష్‌నగర్, నవంబరు 18, (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ విద్యార్థుల నుంచి ప్రైవేట్ కళాశాలలు పరీక్ష ఫీజు తీసుకోవడం లేదని, పరీక్ష ఫీజును తీసుకోవాలని డీఐఈవో కార్యాలయంలో మంగళవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కాలేజీ ఫీజు కడితేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని విద్యార్థులను ఒత్తిడిచేస్తున్నారని తెలిపారు.



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సంస్కార భారతి ప్రతినిధులు

అందెశ్రీకి నివాళులు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): కవి, రచయిత డాక్టర్ అందెశ్రీకి సంస్కార భారతి నివాళులర్పించింది. మంగళవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన సంస్మరణ సభలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అందెశ్రీ తెలంగాణ ఉద్యమ సమయంలో తన కవితల ద్వారా చైతన్యవంతులను చేసి ఉద్యమంవైపు నడిపించారని సంస్కార భారతి ప్రతినిధులు గంట్యాల ప్రసాద్, వీపీ చందన్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో కవులు కాసర్ల నరేష్, గణపతి అశోక్ శర్మ, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పాటల పోటీలు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): 58వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన పాటల పోటీలకు విశేషస్పందన లభించింది. మంగళవారం నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాటల పోటీలో పాల్గొన్నారు. రిటైర్డ్ డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ వీరప్రసాద్, ప్రొఫెసర్ కుమారస్వామి, హిందీ పండిత్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉత్సవాలు

నిజామాబాద్ కల్చరల్, నవంబరు 18 (ఆంధ్రజ్యోతి): సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయని అధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 19న ఓంకారధ్వజం, నగర సంకీర్తన, మహిళా దినోత్సవం, ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, నూతన వస్త్రాల పంపిణీ ఉంటుందన్నారు. 20న మానసిక వికలాంగుల సందర్శన, 21న విశ్వనారాయణలకు నూతన వస్త్రాలు, పల్లకి సేవ ఉంటుందని పేర్కొన్నారు. 22న బాలవికాస్ చిన్నారులతో భజన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 23న సత్యసాయిబాబా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నగర సంకీర్తన, బాలవికాస్ చిన్నారులచే కేక్ కటింగ్, ప్రశాంతి పతాక ఆవిష్కరణ, సామూహిక వ్రతాలు, డోలారోహన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

సినిమా గైడ్

దేవి : కాంత (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ది గర్ల్‌ఫ్రెండ్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : దేదే ప్యార్‌దే-2 (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహాల్ : మాస్‌జాతర (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్క్రీన్-1 : కాంత (10.30, 1.30, 4.40, 7.40, 10.30)
స్క్రీన్-2 : ది గర్ల్‌ఫ్రెండ్ (11.00, 1.40, 7.30)
: దేదే ప్యార్‌దే- (హిందీ) (4.30, 10.30)
స్క్రీన్-3 : శివ(రీరిలీజ్) (11.00, 1.40, 4.40, 7.30)
: ది గర్ల్‌ఫ్రెండ్ (10.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్క్రీన్-1 : దేదే ప్యార్‌దే- (హిందీ) (10.00)
: కాంత (1.05, 7.20, 10.40), ది గర్ల్‌ఫ్రెండ్ (4.25)
స్క్రీన్-2 : కాంత (10.10)
: దేదే ప్యార్‌దే- (హిందీ) (1.30, 7.50, 10.55)
: సంతానప్రాప్తిరస్తు (4.35)
స్క్రీన్-3 : శివ (రీరిలీజ్) (10.00), లవ్ ఓటీపీ (1.05)
: కాంత (4.20), ది గర్ల్‌ఫ్రెండ్ (7.40, 10.35)
స్క్రీన్-4 : సి మంతం (12.35), గోపిగాళ్ల గోవా ట్రిప్ (3.00)
: సీతా ప్రయాణం కృష్ణతో (5.20)
: ది గ్రేట్ ప్రీవెడ్డింగ్ షో (8.10)
: శివ (రీరిలీజ్) (10.40)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.1,25,200	రూ.1,15,800	రూ.1620

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.260	రూ. 280
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.270	రూ. 290

